



# ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 124,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శుక్రవారం, తేదీ : 04-09-2026

## ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్




- అవసరమైతే మరోసారి దాడి చేస్తామని హెచ్చరిక
- హార్మూజ్‌పై తమకు బలమైన పట్టు ఉందని వెల్లడి
- ఇరాన్ తాజా దాడుల్లో 18 మంది మృతి
- అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతిదాడులు

ఢిల్లి : అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్‌పై తమ నిఘా ఎంత పకడ్బందీగా ఉందో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇరాన్‌లో ఏం జరుగుతుందో తమకు ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. అవసరమైతే ఎప్పుడైనా మరో దాడి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్..

## భారత్‌కు 2027 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ..
## శ్రీలంకకు రూ.188కోట్ల నష్టం

- మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను కోల్పోయిన శ్రీలంక
- ఈ మెగా టోర్నీని భారత్‌కు కేటాయిస్తూ ఐసీసీ బోర్డు నిర్ణయం
- లంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం
- ఈ పరిణామంతో శ్రీలంకకు 20 మిలియన్ డాలర్ల భారీ నష్టం
- గతంలో అండర్-19 ప్రపంచకప్‌ను కూడా ఇదే కారణంతో కోల్పోయిన లంక




ఢిల్లి : శ్రీలంక క్రికెట్‌కు ఐసీసీ భారీ షాక్ ఇచ్చింది. తొలిసారిగా నిర్వహించనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ-2027 ఆతిథ్య హక్కులను శ్రీలంక నుంచి వెనక్కి తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను భారత్‌కు కేటాయిస్తున్నట్లు ఐసీసీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో శ్రీలంక సుమారు 20 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 188కోట్లు) ఆదాయాన్ని కోల్పోనుంది. శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) పాలనా వ్యవహారాల్లో మిగతా..2లో

## ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడింది
## 'వెంటనే చర్యలు తీసుకోవాలి'

- రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే లేఖ
- శుద్ధీకరణ అంశం కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణన




ఢిల్లి : రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో జరిగిన 'శుద్ధీకరణ' ఘటనలో పాల్గొన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని ఆదేశించాలని నడ్డాను కోరారు. రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, విచారణ అనంతరం దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నడ్డా ఇచ్చిన హామీని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. శుద్ధీకరణ అంశం కేవలం తన వ్యక్తిగతమో, కాంగ్రెస్‌కు సంబంధించనదో కాదన్నారు.

## కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు..
### మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!




- మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలే ప్రధాన కారణం
- నేడు సాయంత్రంలోగా రాజీనామా చేయాలని కొండా సురేఖకు డెడ్‌లైన్
- స్వయంగా తప్పుకోకపోతే బర్తరఫ్ చేయాలని సీఎంకు హైకమాండ్ ఆదేశాలు
- ఇప్పటికే గవర్నర్‌కు బర్తరఫ్ సిఫార్సు లేఖ పంపినట్లు ప్రచారం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయండి
# గవర్నర్ కు సీఎం రేవంత్ లేఖ

- తక్షణం కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ లేఖ పంపిన సీఎం
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో బర్తరఫ్ నిర్ణయం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి కూడా తొలగింపు

హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది.



కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు లేఖను పంపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించడం ఖరారైంది. అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. రాజీనామాకు ససేమిరా : దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. ఆ లేఖకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపితే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అవుతారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి లేఖ రాశారు. దీంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది. పీసీసీ సీరియస్ : పరకాల టికెట్ ఆశిస్తున్న మిగతా..2లో

## ఉమ్మడి మెదక్ జిల్లాపై
## సీఎం రేవంత్ పగబట్టారు



- మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు.
- ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు.
- అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు.

మెదక్, సెప్టెంబర్ 3: జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మిగతా..2లో

## ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక



- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి
- 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలో సెప్టెంబర్ 5 వరకు వర్షాలు కురిసే అవకాశం
- బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వెళ్లవద్దని హెచ్చరిక

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో రానున్న కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణలోని హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి మిగతా..2లో

## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే



- బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలకు
- వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
- పోలీసుల చర్యల్లో పలువురు విద్యార్థులు
- గాయపడ్డారని రాహుల్‌గాంధీ వ్యాఖ్య
- యువత గొంతును అణచివేసే ప్రభుత్వాలు
- ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరిక
- కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

ఢిల్లి : బిహార్ లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మిగతా..2లో

## ఎర్రగడ్డల ధరలు పైపైకే..!




- ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి.
- ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది.
- కిలో రూ.70కి విక్రయం

తిరుపతి: ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది. గత నెలతో పోలిస్తే కిలోపై రూ.30 వరకు పెరిగింది. ఉత్తరాంధ్రలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో పాటు దిగుబడి తగ్గిపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తిరుపతి మార్కెట్‌కు రోజూ ఐదు నుంచి ఏడు లారీల సరకు వచ్చేదని.. పది రోజులుగా మూడు నుంచి

## 20కి పైగా అజెండా అంశాలు
# కొనసాగుతున్న మంత్రివర్గ సమావేశం

- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- 20కి పైగా అజెండా అంశాలతో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం
- రైతులు, మత్స్యకారులు, సాగునీరు, అమరావతి, విద్యుత్ రంగాలపై కేబినెట్ దృష్టి
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం



అమరావతి : 20కి పైగా అజెండా అంశాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాయంలో మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించనున్నట్లు తెలుస్తోంది. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు ఐదీ ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు రానున్నాయి. మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరగనుంది. మిగతా..2లో

## కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు..
## మంత్రులతో లోకేశ్ కీలక చర్చ



- తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు.
- కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు.

అమరావతి, సెప్టెంబర్ 3: తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

గురువారం 03-09-2026

మొదటి పేజి తరువాయి

## ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక

సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో అల్పపీడనం కొనసాగుతుండగా, దానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు, మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతోందని, వీటి ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు చేపల వేట కోసం బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద ఉండరాదని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. తిరుపతి: ఎర్రగడ్డల ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ధర రూ.70కి చేరుకుంది. గత నెలతో పోలిస్తే కిలోపై రూ.30 వరకు పెరిగింది. ఉత్తరాంధ్రలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో పాటు దిగుబడి తగ్గిపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తిరుపతి మార్కెట్‌కు రోజూ ఐదు నుంచి ఏడు లారీల సరకు వచ్చేదని.. పది రోజులుగా మూడు నుంచి నాలుగు లారీల సరుకు రావడమే కష్టంగా ఉందన్నారు.మరోవైపు ఎల్‌నినో కారణంగా చాలా ప్రాంతాల్లో పంట సాగు సరిగా లేకపోవడమూ మరో కారణమని తెలిపారు.

## ఎర్రగడ్డల ధరలు పైపైకే..!

నాలుగు లారీల సరుకు రావడమే కష్టంగా ఉందన్నారు.మరోవైపు ఎల్‌నినో కారణంగా చాలా ప్రాంతాల్లో పంట సాగు సరిగా లేకపోవడమూ మరో కారణమని తెలిపారు.

### హోటళ్లలో ఎర్రగడ్డల వంటకాలకు బ్రేక్

ధర భారీగా పెరగడంతో ఎర్రగడ్డల వంటకాలకు కొన్ని హోటళ్లలో బ్రేక్ పడింది. కొన్నిచోట్ల ఎర్రగడ్డల ఆధారిత వంటకాలను తాత్కాలికంగా మెనూ నుంచి తొలగించారు. బుధవారం తిరుపతిలోని పలు హోటళ్లలో ఆనియన్ దోసె పూర్తిగా కనిపించలేదు. సమోసా తయారీలోనూ క్యారెట్, క్యాబేజీ వాడుతున్నారు.

## భారత్‌కు 2027 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ.. శ్రీలంకకు రూ.188కోట్ల నష్టం

కొనసాగుతున్న ప్రభుత్వ జోక్యమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. ఐసీసీ నిబంధనల ప్రకారం, క్రికెట్ బోర్డుకు ఎన్నికైన పాలకవర్గం ఉండాలి. కానీ, శ్రీలంకలో ప్రస్తుతం ప్రభుత్వంచే నియమించబడిన 'ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ' బోర్డు వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. దీనిపై ఐసీసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆతిథ్య హక్కులను భారత్‌కు బదిలీ చేసింది. ఈ టోర్నమెంట్ 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు ముంబై, వడోదర వేదికలుగా జరగనుంది. 'శ్రీలంక డైలీ మిర్రర్' కథనం ప్రకారం.. రాజకీయ జోక్యాన్ని పరిష్కరించుకుని, బోర్డు ఎన్నికలు నిర్వహించకపోతే ఆతిథ్య హక్కులను కోల్పోతారని ఐసీసీ కొన్ని నెలల క్రితమే శ్రీలంక క్రికెట్‌కు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఈ విషయాన్ని మధ్యంతర కమిటీ.. అక్కడి క్రీడా మంత్రిత్వ శాఖ లేదా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దృష్టికి తీసుకెళ్లలేదని ఆ కథనం పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాల ద్వారా లభించే సుమారు 20 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని శ్రీలంక కోల్పోనుందని అంచనా. లంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యం కారణంగా ఆ దేశం మెగా టోర్నీలను కోల్పోవడం ఇది రెండోసారి. గతేడాది ఇదే కారణంతో 2024 పురుషుల అండర్-19 ప్రపంచకప్‌ను శ్రీలంక నుంచి దక్షిణాఫ్రికాకు ఐసీసీ తరలించింది. మూడేళ్ల వ్యవధిలో రెండు కీలకమైన ఐసీసీ ఈవెంట్‌లను కోల్పోవడం శ్రీలంక క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం లంక క్రికెట్ బోర్డులో రాజ్యాంగ సంస్కరణలు, కొత్త ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. ఇక, ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటికే అర్హత సాధించాయి. ఆరో స్థానం కోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ఆరు, ఏడు స్థానాల్లో ఉన్న వెస్టిండీస్, శ్రీలంక పోటీ పడనున్నాయి. ఆతిథ్య హక్కులు కోల్పోయినప్పటికీ, ర్యాంకింగ్స్ ఆధారంగా అర్హత సాధిస్తే ఈ టోర్నీలో ఆడే అవకాశం శ్రీలంకకు ఉంటుంది.

## ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్

తాజా ఘర్షణ ఎక్కువ కాలం సాగదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ కదలికలపై అమెరికాకు పూర్తి సమాచారం ఉందన్నారు. "వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది" అంటూ అమెరికా నిఘా సామర్థ్యాన్ని వివరించారు. హర్మూజ్ జలసంధిపై తమకు బలమైన పట్టు ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్ ఏర్పాటు చేస్తున్న రాడార్, క్షిపణి వ్యవస్థలను అమెరికా గుర్తించిందన్నారు. సముద్రంలో మైన్స్ వేసేందుకు ఇరాన్ సిద్ధం చేస్తున్న రాకెట్‌ను దాడిలో ధ్వంసం చేశామని చెప్పారు. తాజా అమెరికా దాడుల్లో ఇరాన్‌లో కనీసం 18 మంది చనిపోయారు. మరో 108 మంది గాయపడ్డారు. హర్మూజ్ సమీపంలోని కుహెస్తాక్‌లో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగినట్లు టెహ్రాన్ తెలిపింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా ఎదురుదాడులకు దిగింది. కువైట్, జోర్డాన్, యూఏఈ, బహ్రెయిన్, ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంతాల్లో ఉన్న అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కువైట్‌లో ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణి, డ్రోన్ దాడిని అడ్డుకున్నట్లు అక్కడి సైన్యం తెలిపింది.

## కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!

కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది. గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి, అధిష్ఠానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు సాయంత్రంలోగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరిణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారు స్పందించేలోపే అధిష్ఠానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. మొత్తానికి, కొండా సురేఖ రాజీనామా చేస్తారా లేక బర్తరఫ్‌కు గురవుతారా అనే దానిపై సాయంత్రానికి స్పష్టత రానుంది.

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయండి

## గవర్నర్ కు సీఎం రేవంత్ లేఖ

కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. కొండాసురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే హస్తం నేతలు అంటున్నారు. పరకాల సిట్టింగ్ మీరూ రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది. సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ.. ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకి తాను బాధ్యురాలిని కాదని క్రమశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది. హస్తినలో మంతనాలు : తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ హస్తినలో పార్టీ హైకమాండ్ తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటుబ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరించకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు. "నన్ను బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నా కుమార్తె స్వతంత్ర మహిళ ఆమె వ్యాఖ్యలు ఆమెవే" - కొండా సురేఖ కీలక పదవుల్లో మార్పులు : రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

## 20కి పైగా అజెండా అంశాలు - కొనసాగుతున్న మంత్రివర్గ సమావేశం

మొదటి పేజి తరువాయి

అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో 'అమరావతి సంగమం' నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులపై చర్చ : వెలిగొండ టన్నెల్-2లో ఎదీవీ తొలగింపు పనులకు రూ.11కోట్ల 63 లక్షల మంజూరుపైనా ఆమోదం తెలపనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులకు సంబంధించిన



అంశాలపైనా చర్చ జరగనుంది. విద్యుత్ రంగంలో ఏపీ ట్రాన్స్‌కో మధ్యకాలిక రుణానికి రూ.950 కోట్ల ప్రభుత్వ గ్యారంటీ, సీలేరు కాంప్లెక్స్‌లో ఏపీ జెన్‌కోకు ఫైర్ ప్రికాషనరీ ఫీజు మినహాయింపు ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనకు రానున్నాయి. కడప జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు : ఓక్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో 800 మెగావాట్ల కేటాయింపు రద్దు, విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులో సామర్థ్యాల మార్పిడిపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇగ్రాణజూ రుణాలకు సంబంధించి జెన్‌కోకు కార్పొరేట్ గ్యారంటీలు ఇచ్చేందుకు అనుమతిపైనా చర్చించనుంది. పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపులు, మార్కాపురంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం, కడప జిల్లాలో గ్రావీ-కుసుమ్ కింద సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలపైనా మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది.

## కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు.. మంత్రులతో లోకేశ్ కీలక చర్చ

మొదటి పేజి తరువాయి

కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రులకు తెలిపారు. అలాగే, స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని..ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ కుయుక్తులు పని చేయవని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగి రాష్ట్రానికి నష్టం జరగాలనే కుట్రతో గొడ్డలి పార్టీ ఉందని మండిపడ్డారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని మంత్రి అన్నారు. మాట వినని అధికారుల్ని ఉపేక్షించేది లేదన్నారు. కొందరు అధికారుల పనితీరు శాఖకు, మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిద్దరు అధికారుల తీరు వల్లే ఇటీవల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పుకొచ్చారు. వైద్య రంగానికి సంబంధించి ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని తప్పు పడుతూ కొందరు ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటిపైనా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెప్టెంబర్ 9న అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి 3ఏళ్లు





అవుతుందని, నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అందరికీ గుర్తు చేసేలా సెప్టెంబర్ 9న ఓ కార్యక్రమానికి రూపకల్పన చేద్దామన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని మంత్రులతో లోకేశ్ పేర్కొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ:హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి






అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ:హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సంగమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడింది- వెంటనే చర్యలు తీసుకోవాలి'

మొదటి పేజి తరువాయి

ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణించారు. ఈ ఘటన జరిగి 24 రోజులు గడిచినప్పటికీ, ఇందులో పాల్గొన్న సంస్థలు, వ్యక్తులపై కనీసం ఖీ×= కూడా నమోదు చేయకపోవడం పట్ల ఖర్గే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో అత్యంత అభ్యంతరకరమైన విషయం ఏంటంటే, నేను ప్రసంగించిన రామ్‌లీలా మైదాన్ వేదిక వద్ద భారత రాజ్యాంగ స్ఫూర్తికి, మానవ విలువలకు విరుద్ధంగా 'శుద్ధీకరణ' చేశారు. ఈ ప్రక్రియను అంటరానితనంతో ముడిపడి ఉందని సాధారణంగా భావిస్తారు." అని సెప్టెంబర్ 2న నడ్డాకు రాసిన లేఖలో ఖర్గే పేర్కొన్నారు. "ఈ సమస్య నా వ్యక్తిగత విషయానికో లేదా కాంగ్రెస్ అధ్యక్ష పదవికో పరిమితమైనది కాదని నేను స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది రోజూ ఇలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్న కోట్ల మంది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంది. అలాంటి తప్పులు చేసేవారికి తగిన గుణపాఠం చెప్పడం చాలా అవసరం. ఈ ఆగ్రహం కేవలం నాది మాత్రమే కాదు. ఆ కోట్లాది మంది ప్రజల ఆవేదన. ఇది సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గాన్ని నేరుగా ప్రభావితం చేసే విషయం. అందుకే, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి నేను ఈ విషయాన్ని సభలో కూడా లేవనెత్తాను. కాబట్టి, ఈ వాస్తవాలు, రాజ్యసభలో ఇచ్చిన హామీల నేపథ్యంలో హల్ద్వానిలో నా బహిరంగ సభ తర్వాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన 'శుద్ధీకరణ'లో పాల్గొన్న వ్యక్తులు, సంస్థలపై ఖీ×= నమోదు చేసేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని ఆదేశించాలని నేను మిమ్మల్ని మరోసారి కోరుతున్నాను."



**మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు**

ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం ఆగస్టు 11న కొందరు వ్యక్తులు అక్కడి సభావేదికను శుద్ధిచేశారన్న ఆరోపణలతో రాజకీయ వివాదం చెలరేగింది. ఈ విషయంపై ఆగస్టు 29న దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖర్గే బహిరంగసభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు షెడ్యూల్డ్ కులాలవర్గం వారి మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ, వాల్మీకి వర్గానికి చెందిన అమిత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఖర్గే నిర్వహించిన కార్యక్రమానికి కుల రంగు పులిమారనే ఆరోపణలపై రాహుల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు. వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించడం, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశపూర్వక చర్యలకు సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల చట్టం 1989లోని నిబంధనలను కూడా ఇందులో చేర్చినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తన స్పందనను వెల్లడించారు. ద్యార్థులు తమ హక్కుల కోసం పారదర్శకమైన పరీక్షా విధానం కోసం మాత్రమే ఆందోళన చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే వారిపై లాఠీచార్జ్ తో పాటు ఏకే-47, పిస్టళ్లతో కాల్పులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని కలలు కన్న ఓ యువకుడి కాలికి ఏకే-47 బుల్లెట్ తగిలిందని పేర్కొన్నారు. ఆ బుల్లెట్ అతడి కాలినే కాకుండా జీవితాంతం కన్న సైనికుడిగా మారాలన్న కలను కూడా ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### 'ఇంతటి బలప్రయోగం ఎందుకు?'

విద్యార్థుల కోరింది న్యాయమైన అవకాశాలు, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థ, తమ హక్కులేనని రాహుల్ గాంధీ అన్నారు. ఇలాంటి డిమాండ్లతో నిరసన చేస్తున్న యువతపై లాఠీలు, తుపాకీ కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కొందరు కింది స్థాయి అధికారులపై నిందలు వేసి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్ర బలప్రయోగం ఉన్నతస్థాయి ఆదేశాల ఫలితమైనా, లేదా పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనడానికి నిదర్శనమైనా కావచ్చని వ్యాఖ్యనించారు. బిహార్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆందోళన చేస్తున్న యువతకు తాను అండగా ఉంటానని తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యువత గొంతును అణచివేసే ఏ పాలన అయినా చివరకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని, ఆ రోజు ఎంతో దూరంలో లేదంటూ బీజేపీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### పట్నాలో ఉద్రిక్త పరిస్థితులు

బిహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పరీక్షను ఒకే



దశలో నిర్వహించాలని, నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగార్థులు నిరసనలకు దిగారు. గత నెలలో ఆందోళనకారులు ముఖ్యమంత్రి నివాసం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పట్నాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. బిహార్ విద్యార్థుల ఉద్యమానికి వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఆర్ జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ యాదవ్ కూడా విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నిలిచారు. తాజాగా రాహుల్‌గాంధీ వారిని స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిని కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

## జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు ఆధ్వర్యంలో.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కటింగ్ , అన్నదానం..

**విశాఖపట్నం, సెప్టెంబర్ 03 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.**





పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 61వ వార్డు జనసేన పార్టీ ఆఫీస్ వెంకన్నపాలెం నందు బుధవారం ఘనంగా జనసేన వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ , శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం (జింక్) ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మాట్లాడుతూ.. ముందుగా ఆంధ్రప్రదేశ్ ఆరాధ్య దైవం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అందరూ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, పుట్టినరోజున యువజన లోగో, గీతాన్ని పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు, పవన్ కళ్యాణ్ పేరు తో ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇలాంటి పుట్టినరోజులు సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో దిగ్విజంగా ముందుకు నడవాలని భగవంతుని ప్రార్థించారు,ర్యాలీ లు , రక్తదాన శిబిరాలు , సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు, వార్డు పరిధిలో మొక్కలు నాటారు, సాయంత్రం 61వ వార్డు జనసేన పార్టీ ఆఫీస్ నందు వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు , ప్రజల పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి.. జై జనసేన జై జై జనసేన.. జై కొట్టు.. జై కొట్టు..జన సేన.. అంటూ నినాదాలు చేసి కేక్ కటింగ్ చేశారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో వందకు వంద స్ట్రైక్ రేట్ సాధించడానికి ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు, అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సుమారుగా 500 మంది పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి గొంప శంకర్ యాదవ్ , కార్యదర్శులు తొత్తడి ప్రేమ్, తులసి రామ్, జై మోహన్ రావు , డి మోహన్ రావు, ఈశ్వరరావు , వీర మహిళలు ఎన్ శంకరమ్మ , జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు , గ్రామ ప్రజలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై బీఆర్ఎస్ గళం హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మండల ప్రతినిధి, సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్వర్క్:**




సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి వ్యవసాయ రంగానికి పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కొనసాగుతుందని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల ప్రజా పాలనకు హుజూర్‌నగర్‌లో ఘన విజయోత్సవాలుకాంగ్రెస్ పాలనలో సంక్షేమంఅభివృద్ధికి పెద్దపీట.. పట్టణంలో వెల్లివిరిసిన కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం

**( హుజూర్‌నగర్ మండల ), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి**



హుజూర్‌నగర్ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, పేదల సంక్షేమం, విద్య, వైద్యం, గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలతో అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, వైద్య సౌకర్యాల బలోపేతం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, ఉద్యోగాల భర్తీ, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. పట్టణ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కృషిని ప్రస్తావించారు. మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. వెయ్యి రోజుల ప్రజా పాలన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యతను చాటుతూ ఉత్సాహంగా విజయోత్సవాలు నిర్వహించగా, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు కట్టుబడి ఉన్నాయని నాయకులు స్పష్టం చేశారు. హుజూర్‌నగర్‌ను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సమష్టిగా పనిచేస్తామని తెలిపారు.

## ఎస్ఐఆర్ నోటీసుకు జవాబు.. పత్రాలు సమర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఎం.డి. అజీజ్ పాషా

## ఓటరు జాబితాలో అచ్చు తప్పులపై నోటీసు.. సంబంధిత పత్రాలతో విచారణకు హాజరు

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా హుజూర్‌నగర్ 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.డి. అజీజ్ పాషాకు ఓటరు జాబితాలో పేరుకు సంబంధించిన అచ్చు తప్పులు ఉండటంతో ఎన్నికల సంఘం నుంచి నోటీసు అందింది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన సంబంధిత పోలింగ్ కేంద్రంలో విచారణకు హాజరై నోటీసుకు జవాబు ఇచ్చారు. తన ఓటరు వివరాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు, ఆధార పత్రాలను బూత్ స్థాయి అధికారి, ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఓటరు జాబితాలో తన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అవసరమైన పత్రాలను అధికారులకు అందజేసినట్లు అజీజ్ పాషా తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అధికారులు అడిగిన వివరాలకు పూర్తిగా సహకరిస్తూ, తన వద్ద ఉన్న సంబంధిత ఆధారాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి పేరు, వివరాలు సక్రమంగా ఉండటం ఎంతో ముఖ్యమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన పత్రాలతో అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం అధికారులు చేపడుతున్న సవరణ



కార్యక్రమంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అజీజ్ పాషా సూచించారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య

రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తింపు.. ఏసీబీ సోదాలతో మున్సిపల్ వర్గాల్లో కలకలం

**(సూర్యాపేట మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**






ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసి సోదాలు నిర్వహించింది. సూర్యాపేటతో పాటు హైదరాబాద్‌లో ఆయన నివాసం, కార్యాలయం, సంబంధిత ప్రాంతాలు కలిపి మొత్తం ఎనిమిది చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. సోదాల్లో వ్యవసాయ భూములు, నివాస భవనాలు, బహిరంగ స్థలాలు, నగదు, బంగారం, వెండి, వాహనాలు తదితర ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువను రూ.3,54,36,490గా ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. మరిన్ని ఆస్తుల వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఏసీబీ సోదాలు జరుగుతున్న సమయంలో సూర్యాపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఉదయం 10:30 గంటలు దాటినా అధికారులు విధులకు హాజరు కాకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హాజరు రిజిస్టర్, బయోమెట్రిక్ వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## దళితుల పట్ల కాంగ్రెస్‌బీజేపీ వైఖరిలో తేడా: జగ్గారెడ్డి కాంగ్రెస్‌లో దళిత నాయకత్వానికి గౌరవం.. బీజేపీ వైఖరిపై మాజీ ఎమ్మెల్యే విమర్శలు

**(సంగారెడ్డి మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్:**




దళితుల పట్ల కాంగ్రెస్, బీజేపీల వైఖరిలో స్పష్టమైన తేడా ఉందని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. దళిత నాయకుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేను రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఎంతో గౌరవిస్తారని తెలిపారు. ఖర్గేను అవమానించేలా జరిగిన ఘటనపై రాహుల్ గాంధీ ప్రశ్నించగా, బీజేపీ దీనిని వక్రీకరించి ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన దళిత నాయకుడు బంగారు లక్ష్మణ్‌ను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించి అనంతరం అవమానకరంగా పదవి నుంచి తొలగించిందని జగ్గారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌లో దళిత నాయకత్వానికి గౌరవం ఉంటుందని, రాహుల్ గాంధీ ఖర్గేను సమాన గౌరవంతో చూస్తారని పేర్కొన్నారు. దళితుల పట్ల రెండు పార్టీల వైఖరికి ఇదే ప్రధాన తేడా అని జగ్గారెడ్డి అన్నారు.

## సంగారెడ్డిలో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

### వెయ్యి రోజుల పాలన పూర్తి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల సందడి

**(సంగారెడ్డి మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్:**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది, కొండాపూర్, సంగారెడ్డి పట్టణంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు, మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. అనంతరం ఐబీ నెహ్రూ జంక్షన్ వద్ద నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం

**(సూర్యాపేట మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం పెనపహాడ్ మండలం అనంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో తప్పులు ఉన్న ఓటర్లకు నోటీసులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన అనంతరం వారి వివరాలను పరిశీలించి ఓటరు జాబితాలో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ రంజిత్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు, సర్పంచ్ శోభ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుకు జవాబు..

## 211వ బూత్‌లో పత్రాలు సమర్పించిన ఓటర్లు

బూత్ స్థాయి అధికారిణి సబితకు ఆధారాలు అందజేత.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముష్కం సత్యనారాయణ హాజరు

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**



హుజూర్‌నగర్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా 211వ పోలింగ్ బూత్‌లో నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరై సంబంధిత ఆధార పత్రాలను సమర్పించారు. బూత్ స్థాయి అధికారిణి సబిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముష్కం సత్యనారాయణతో పాటు ఓటర్లు షేక్ అజీజా బేగం, నాగమణి తమకు సంబంధించిన పత్రాలను అధికారులకు అందజేశారు. ఓటరు జాబితాలో వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా అధికారులు కోరిన వివరాలను అందించి ప్రక్రియకు సహకరించారు. అర్హత కలిగిన ఓటర్లు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకుని అవసరమైన పత్రాలతో అధికారులకు సహకరించాలని కోరారు.

## ముత్యాలమ్మ జాతర నేపథ్యంలో

## హుజూర్‌నగర్‌లో పోలీసుల అవగాహన సదస్సు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.. అసాంఘిక శక్తులకు సీఐ చరమంద రాజు హెచ్చరిక

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**



హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మ జాతర నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీఐ చరమంద రాజు, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

**అసాంఘిక శక్తులకు గట్టి హెచ్చరిక:**

పట్టణంలోని పాత నేరస్థులు, గంజాయి సేవించే వ్యక్తులు, ఘర్షణలకు పాల్పడే ఆకతాయిలు, అసాంఘిక శక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

జాతర రోజుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**పోలీసులకు సహకరించాలి:**

ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు స్పష్టం చేశారు.

## హుజూర్‌నగర్‌లో పోలీసుల ప్రత్యేక తనిఖీలు : ఎస్సై హనుమాన్ నాయక్

మైనర్ల డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్‌పై కఠిన నిఘా.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**

హుజూర్‌నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద రూరల్ ఎస్ఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలే లక్ష్యంగా మైనర్లు వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు కఠినంగా తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపే వారిపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, చట్ట ప్రకారం చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ హనుమాన్ నాయక్ హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమశిక్షణను కాపాడేందుకు ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



Scanned with OKEN Scanner

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

శుక్రవారం 04-09-2026

# ఎన్‌హెచ్65పై బ్లాక్ స్పాట్ల తనిఖీ ప్రమాదాల నివారణకు ఉమ్మడి చర్యలు.. ఆక్రమణదారులకు అధికారుల హెచ్చరిక

**(చివ్వెంల మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**



చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్65పై రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ఉమ్మడి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, సూర్యాపేట ఆర్డీఓతో పాటు జాతీయ రహదారుల సంస్థ, ప్రాంతీయ రవాణా శాఖ అధికారులు గురువారం ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను పరిశీలించి రోడ్డు భద్రతా ప్రమాణాలను అంచనా వేశారు. వాహనాల వేగ నియంత్రణ, అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులు, బారికేడ్ల ఏర్పాటు వంటి చర్యలపై చర్చించారు. రహదారి ఆక్రమణలపై చర్యలు: జాతీయ రహదారిని ఆక్రమించి ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టారు. ఆక్రమణలను వెంటనే తొలగించాలని అక్కడికక్కడే నోటీసులు జారీ చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో చివ్వెంల పోలీస్ సిబ్బందితో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల్లో హుజూర్‌నగర్‌కు అభివృద్ధి పరుగులు : అజీజ్ పాషా

**కాంగ్రెస్ పాలనలో హుజూర్‌నగర్ రూపురేఖల్లో మార్పు.. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట: మాజీ పీసీసీ జాయింట్ సెక్రటరీ ఎం.డి. అజీజ్ పాషా**

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు స్పష్టమైన మార్పును చూపిస్తున్నాయని మాజీ పీసీసీ జాయింట్ సెక్రటరీ ఎం.డి. అజీజ్ పాషా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం సాగునీటి వసతుల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన సహకారం అందించడంతో పాటు పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం పంపిణీ, అర్హులకు రేషన్ కార్డులు, సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తున్నాయని అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో వసతుల మెరుగుదలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ ప్రభుత్వ స్థాయిలో అవసరమైన నిధులు, అనుమతులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని అజీజ్ పాషా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా హుజూర్‌నగర్‌లో కనిపిస్తున్న అభివృద్ధి పనులు, ప్రజలకు



అందుతున్న సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ పీసీసీ జాయింట్ సెక్రటరీ ఎం.డి. అజీజ్ పాషా తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం పెంచి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని ఆయన కోరారు.

# ఎక్సైజ్ సీఐల బదిలీ.. హుజూర్‌నగర్‌కు శ్రీనివాసరెడ్డి

## నాగార్జునరెడ్డికి డీటీఎఫ్ నాగర్‌కర్నూల్ బదిలీ.. మూడుళ్ల సేవలకు వీడ్కోలు

**(హుజూర్‌నగర్ మండలం), సెప్టెంబర్ 3,**

**ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**

సాధారణ బదిలీల్లో భాగంగా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న నాగార్జునరెడ్డి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ (డీటీఎఫ్) నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నంద్యాలకు చెందిన శ్రీనివాసరెడ్డి హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐగా బదిలీపై రానున్నారు. గత మూడేళ్లుగా హుజూర్‌నగర్‌లో విధులు నిర్వహించిన నాగార్జునరెడ్డి ఎక్సైజ్ శాఖలో తన బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. బదిలీ సందర్భంగా తన విధుల నిర్వహణలో సహకరించిన హుజూర్‌నగర్ ప్రజలు, మిత్రులు, సహచరులు, ఎక్సైజ్ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనపై బీఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన.. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి: పటేల్ రమేష్ రెడ్డి**

**(సూర్యాపేట మండలం), సెప్టెంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసనలు చేపట్టడం హాస్యాస్పదమని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, విద్యార్థులకు పోషకాహారం, నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు పోలీసు ఉద్యోగాల భర్తీకి కూడా చర్యలు చేపట్టిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కోట్లాది మందికి సన్నబియ్యం అందిస్తూ, పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ తన బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజా సమస్యలు, రాష్ట్ర సమస్యలపై మాట్లాడాలంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని పటేల్ రమేష్ రెడ్డి సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభించదని, బీఆర్ఎస్ ఇకనైనా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం



చేస్తే ప్రజలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తామని పటేల్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# గుర్రంపోడులో ముందస్తుగా గణేష్ చవితి సందడి

- దేవరకొండ రోడ్డులో హోల్ సేల్ ధరలకే వినాయక విగ్రహాలు
- సరికొత్త డిజైన్లు.. ప్రారంభమైన ముందస్తు బుకింగ్‌లు

**(గుర్రంపోడు, ప్రజా న్యూస్ రిపోర్టర్ దోటి. శ్రీను)**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాల సందడి ముందస్తుగానే ప్రారంభమైంది. మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మేకల వెంకట్ రెడ్డి నివాసం వద్ద వివిధ రూపాల్లో ఉన్న గణనాథుల విగ్రహాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది సరికొత్త డిజైన్లు, విభిన్న రూపాల్లో రూపొందించిన వినాయక విగ్రహాలను హోల్ సేల్ ధరలకే అందిస్తున్నట్లు నిర్వాహకులు ముఖేష్ తెలిపారు. గల్లీ వినాయకుల నుండి పెద్ద పెద్ద ఉత్సవ కమిటీల వరకు సరిపోయేలా అన్ని సైజుల ఎత్తయిన విగ్రహాలు కూడా ఇక్కడ హోల్ సేల్ ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే విగ్రహాల ముందస్తు బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయని, గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# గుర్రంపోడులో ఘనంగా కాంగ్రెస్ 'ప్రజా పాలన' 1000 రోజుల ఉత్సవాలు

- అమరుల ఆశయ సాధనే ధ్యేయంగా పాలన: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్ము శ్రీనివాస్

**గుర్రంపోడు, (ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ దోటి.శ్రీను సెప్టెంబర్ 3 )**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాయి. గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ నేతృత్వంలో మండల కేంద్రంలో గురువారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ, విజయోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాసులు పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచిపెడుతూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, అమరుల త్యాగాల ఆశయ సాధనే ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతోందన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ.. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పిస్తూ కేవలం 1000 రోజుల్లోనే ఈ ప్రభుత్వం ప్రజల గుండెల్లో చెరిపేయలేని ముద్ర వేసిందని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నరసింహారావు, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి, చనమల్ల యాదవ రెడ్డి, జాల చిన్న సత్తయ్య, కుప్ప అమరేందర్, మేడి వెంకన్న, కన్నెబోయిన సత్తయ్య, వెలుగు యాదయ్య, వెలుగు రవి, కొట్ర రమేష్,శివర్ల



శేఖర్,నాగమణి, సర్పంచ్ లు గంగలి కృష్ణ, మారపాక నరేందర్, బైరెడ్డి సత్యనారాయణ, నరసింహారెడ్డి,దాసరి ముత్తమ్మ సైదులు, కామిశెట్టిరవి, పంగ కలమ్మ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌బీఐ ఖాతాదారులకు షాక్ ఇక ఛార్జీల మోత అక్టోబర్ 1 నుంచి అమలు!




కార్డు లేకుండా నగదు ఉపసంహరణల విషయంలో ఎస్‌బీఐ తన వైఖరిని కూడా స్పష్టం చేసింది. ఈ మార్పు వల్ల కార్డు ఉపయోగించకుండా ఏటీఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఎస్‌బిఐ ఏటీఎంలలో .. శాలరీ ప్యాకేజీ ఖాతాదారుల కోసం ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి చేసే ఉచిత లావాదేవీల పరిమితిని ఐదుకు తగ్గిస్తున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. ప్రస్తుతం నెలకు 10 లావాదేవీలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఇందులో నగదు ఉపసంహరణలు, బ్యాలెన్స్ తనిఖీలు, మినీ-స్టేట్‌మెంట్‌ల వంటి సేవలు ఉంటాయి. ఉచిత పరిమితిని చేరుకున్న తర్వాత నగదు ఉపసంహరణలపై రూ.23 ఛార్జీ విధించనుంది. ఆర్థికేతర లావాదేవీలపై అదనపు జీఎస్టీ వర్తిస్తుంది. ఈ మార్పు ఏ ఖాతాదారులకు వర్తిస్తుందో, ఇది మీ ఆర్థిక వ్యవహారాలపై ఎలా ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం. మీకు ఎస్‌బిఐలో ఖాతా ఉండి, ఇతర బ్యాంకుల ఏటీఎమ్‌ల నుండి తరచుగా డబ్బు విత్‌డ్రా చేస్తుంటే, అక్టోబర్ 1వ తేదీ నుండి మీరు కొంచెం ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుతం నెలకు 10 లావాదేవీలు అదనపు ఛార్జీలు లేకుండా అందుబాటులో ఉండేవి. అయితే, అక్టోబర్ నుండి ఈ సేవ సగానికి తగ్గిపోనుంది. శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్నవారికి ఇతర బ్యాంకుల ఏటీఎమ్‌ల నుండి చేసే ఉచిత లావాదేవీల పరిమితిని తగ్గించాలని ఎస్‌బిఐ నిర్ణయించింది. కొత్త విధానం ప్రకారం, ప్రతి నెలా ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి చేసే ఐదు లావాదేవీలు మాత్రమే ఉచితంగా ఉంటాయి. ఇందులో కేవలం నగదు ఉపసంహరణలు మాత్రమే ఉండవు. ఏటీఎంలో మీ బ్యాలెన్స్ తనిఖీ చేసుకోవడం, మినీ స్టేట్‌మెంట్ పొందడం కూడా ఈ పరిమితిలోకే వస్తాయి. దీని అర్థం ఇతర బ్యాంకు ఏటీఎంను తరచుగా ఉపయోగించడం వల్ల మీ నెలవారీ ఉచిత పరిమితి త్వరగా అయిపోవచ్చు.

**ఇప్పుడు 10కి బదులుగా కేవలం 5 ఉచిత లావాదేవీలు మాత్రమే:**

SBI కొత్త నిబంధన అక్టోబర్ 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. దీని తర్వాత శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్న కస్టమర్లు ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి నెలకు కేవలం ఐదు ఉచిత లావాదేవీలు మాత్రమే చేసుకోగలరు. ఈ ఐదు లావాదేవీలలో నగదు ఉపసంహరణలతో పాటు ఇతర ఏటీఎం సేవలు కూడా ఉంటాయి. ఉదాహరణకు మీరు రెండుసార్లు నగదు విత్‌డ్రా చేసి, రెండుసార్లు మీ బ్యాలెన్స్ తనిఖీ చేసుకుంటే, నాలుగు లావాదేవీలు పూర్తయినట్లుగా పరిగణిస్తారు. మీరు మినీ స్టేట్‌మెంట్‌ను యాక్సెస్ చేసినప్పటికీ, ఉచిత పరిమితి నుండి ఒక లావాదేవీ తగ్గుతుంది.

**ఉచిత పరిమితి ముగిస్తే, మీరు రుసుము చెల్లించవలసి ఉంటుంది:**

నెలకు ఐదు ఉచిత లావాదేవీల పరిమితిని దాటిన తర్వాత ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి నగదు విత్‌డ్రా చేయడానికి రుసుము విధిస్తారు. నగదు విత్‌డ్రాలపై ప్రతి లావాదేవీకి రూ.23 చొప్పున, జీఎస్టీతో కలిపి ఛార్జీ ఉంటుంది. బ్యాలెన్స్ చెకలు లేదా మినీ-స్టేట్‌మెంట్‌ల వంటి ఆర్థికేతర సేవలపై ప్రతి లావాదేవీకి రూ.11 చొప్పున, జీఎస్టీతో కలిపి ఛార్జీ విధిస్తారు. అంటే, అదనపు లావాదేవీలకు బ్యాంకు ఛార్జీలను పెంచలేదని అర్థం. ఉచిత లావాదేవీల సంఖ్యలో మాత్రమే మార్పు చేసింది బ్యాంకు.

**ఎస్‌బిఐ కస్టమర్లందరిపై ప్రభావం పడదు:**

ఈ మార్పు గురించి ఒక ముఖ్యమైన విషయాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ నిబంధన అన్ని ఎస్‌బిఐ ఖాతాలకు వర్తించదు. ఇది కేవలం శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. మీకు ఎస్‌బిఐలో సాధారణ పొదుపు ఖాతా లేదా మరేదైనా ఖాతా ఉన్నట్లయితే ఈ మార్పు మిమ్మల్ని నేరుగా ప్రభావితం చేయదు. అటువంటి ఖాతాలకు ఉచిత ఏటీఎం లావాదేవీలు, సేవా రుసుములకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు అమలులో ఉంటాయి. మీరు ఎస్‌బిఐ ఏటీఎం లేదా ఏడిడబ్ల్యుఎం ఉపయోగిస్తుంటే ఈ మార్పు వల్ల మీకు ఎలాంటి ఆందోళన ఉండదు. ఎస్‌బిఐ సొంత ఏటీఎంలలో జీతం ఖాతాలు ఉన్నవారికి ప్రస్తుత నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

**కార్డు లేకుండా నగదు ఉపసంహరణ ఉచితం:**

కార్డు లేకుండా నగదు ఉపసంహరణల విషయంలో ఎస్‌బీఐ తన వైఖరిని కూడా స్పష్టం చేసింది.